02ATP27_02ATP27.qxd 18-12-2024 PM 10:27 Page 1



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

### స్టాక్ మార్కెట్ పేరుతో రూ. కోట్లలో వసూళ్ల కేసు

హిందూపురం డిసెంబర్ 18 ప్రభాతవార్త



షేక్ మహమ్మద్ షఫీఉల్లా

పరిగి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు షేక్ మహమ్మద్ షఫీఉల్లాను సస్పెండ్ చేస్తూ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప ఉత్తర్వులు జారీ చేశారు అనంతపురం పట్టణానికి చెందిన కొందరిని స్టాక్ మార్కెట్ పేరుతో నమ్మించి వారి నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, తిరిగి వారికి డబ్బు ఇవ్వకుండా రెండేళ్లకు పైగా తన చుట్టూ తిప్పుకుంటున్న టీచర్ షేక్ మహమ్మద్ షఫీవుల్లాపై బాధితులు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేశారు జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు కేసు విచారణలో భాగంగా ఆ టీచర్ తప్పు చేసినట్లు తేలిందని సీఐ సాయినాథ్ దర్యాప్తు నివేదికను శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు కూడా దీనిపైన విచారణ చేయించి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పరిగి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి తెలిపారు.

## డ్రైవర్ పోస్టుల భర్తీకి ఆహ్వానం

హిందూపురం టౌన్ డిసెంబరు 18 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాపరిధిలో 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ నందు పైలెట్లు అనగా డ్రైవర్లుగా పనిచేయడానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు ఈ మేరకు పశు సమర్థక శాఖ జిల్లా అధికారి అనిల్ కుమార్ ఒప్రకటనలో తెలిపారు డ్రైవర్లుగా అర్హత 36 సంవత్సరాలు లోపు వయోపరిమితి కలిగి ఉండి మరియు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అదేవిధంగా ఎంపికైన వారికి నెలసరి వేతనం పదివేల ఎనిమిది వందలు తోపాటు పీ.ఎఫ్ ఈ.ఎస్.ఐ లాంటి బీమా సదుపాయము ఉంటుంది. పని గంటలు ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు వరకు పనిచేయాల్సి ఉంటుంది అర్హత ఆసక్తి కలిగిన వారు ఈ క్రింద నెంబర్ కి సంప్రదించగలరు అనిల్ కుమార్ 9154970180.

## ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న మహేంద్ర

హిందూపురం పట్టణంలోని గాంధీ కూడలి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన వ్యాపారి దొంతి మహేంద్ర బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు జె.ఈ వెంకటస్వామికి 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాత మహేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు దాత మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి మండల సర్పంచ్ మల్లెల వనిత

బ్రహ్మసముద్రం డిసెంబర్ 18 ప్రభాతవార్త



తహసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండలంలోని ఎస్ కొండాపురంలో సర్పంచ్ మల్లెల వనిత అధ్యక్షతన బుధవారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని తాసిల్దార్ తాసిల్దార్ సుమతికు వినతి పత్రం అందించారు అనంతరం గ్రామాల సమస్యలు ప్రజలు తాసిల్దార్ కు అర్జీ మూలకంగా సమర్పించారు కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు గ్రామాలలో సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని గ్రామస్థాయిలో విచారణ జరిపించి పరిష్కారం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ నాగిరెడ్డి మండల సర్వేర్ సుకర్ణ విఆర్ఓ వేణు స్వామి తెదేపా నాయకులు మల్లికార్జున క్లస్టర్ ఇంచార్జ్ అంకె ఓబులేసు సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## శెట్టూరులో రెవెన్యూ సదస్సులు

శెట్టూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న తెలుగు దేశం నాయకులు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు శెట్టూరు మండలం శెట్టూరు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సమస్యలు, భూ సమస్యల మీద చర్చించారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్.తిప్పేస్వామి, జిల్లా అదికార ప్రతినిధి పి.రామరాజు, మాజీ జడ్పిటిసి ప్రసాద్, సర్పంచు కుమార్ మాజీ బిసి సెల్ అధ్యక్షులు నగేష్ యాదవ్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.డి సలీంభాషా ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం అధికారులకు అవగాహన సదస్సు

బ్రహ్మ సముద్రం.డిసెంబర్ 18. ప్రభాతవార్త



ఉపాధి హామీ సిబ్బందికి సూచనలిస్తున్న పి డి సలీం భాషా.

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంనందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం అధికారులకు ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించ జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికి సూచిస్తూ మండల పరిధిలోఉపాధి పనులను వేగవంతం చేసి మండలం యొక్క టార్గెట్ పూర్తి చెయ్యాలని జిల్లాలోనే బ్రహ్మ సముద్రము మొదటి స్థానంలో ఉండాలని కావున ప్రతిఒక్కరూ సంఘటితంగా కష్టించి పని చేసి మండలం యొక్క అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాషా. ఎంపి డి ఓ నంద కిషోర్. ఏ పి ఓ పంద రీ ష్. జె యి.జయప్రకాష్. టెక్నికల్ అసిస్టెంట్ లు అవినాష్.మంజు నాథ్. వాన్నూర్ స్వామి.ఫీల్డ్ అసిస్టెంట్ లు.సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంతో నూతన శోభ

డి.హీరేహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



సిసిరోడ్డు నిర్మాణం చేపట్టిన సర్పంచ్ దొనప్ప

సీసీ రోడన్ల నిర్మాణంతో గ్రామాల్లో నూతన శోభ సంతరించుకుందని సర్పంచ్ దొనప్ప సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సహకారంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని, అభివృద్ధి గురించి ఆలోచించే నాయకుడు ఎమ్మెల్యే అని సర్పంచ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలల వ్యవధిలోనే అభివృద్ధికి బాటలు వేసి మండల పరిధిలోని సిసి రోడ్ల నిర్మాణంకు రూ.280కోట్ల నిధులను మంజూరు చేయించిన ఘనత తమ ఎమ్మెల్యేకే దక్కుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే మా గ్రామంలో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, పొలాలకు వెళ్ళే రైతులు ఈ రహదారిపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ బాధలు తప్పాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణంకు డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి తమ వంతు సహాయ సహకారాలు అందించారని గ్రామాలతో పాటు దేశాభివృద్ధికి చిహ్నాలుగా నిలిచేది రహదారులేనని గుర్తించిన తమ కూటమి ప్రభుత్వం నాయకులు అందుకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని ఆయన తెలిపారు.

## ప్రజారోగ్యానికి హాని కలిగించొద్దు.. ఎస్సై

డి.హీరేహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



చికెన్ విక్రయ యజమానులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని మండల కేంద్రంలోని చికెన్ విక్రయంచే యజమానులకు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి అవగాహన కల్పించారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారిపై చికెన్ విక్రయ కేంద్రాలను నిర్వహిస్తున్న యజమానులకు పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు సూచనలు, సలహాలు చేస్తూ చికెన్ కేంద్రాలను పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. జాతీయ రహదారి రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నందున దుమ్ము, దూళి అధికం కావడంతో అది చికెన్ పై పేరుకుపోతోందని, దీంతో చికెన్ తిన్న ప్రజలు అనారోగ్యాలకు గురిఅవుతున్నారని, వెంటనే చికెన్ కేంద్రాలను అక్కడి నుండి తొలగించాలని ఎస్సై యజమానులకు తెలిపారు. మీ వద్ద చికెన్ కొనుగోలు చేసిన పలువురు వ్యక్తులు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందని, తిరిగి ఫిర్యాదులు రాకుండా చికెన్ విక్రయించే కేంద్రాలను ఆదివారంలోగా పరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సూచించారు. అందుకు చికెన్ విక్రయించే దుకాణాల యజమానులు సమ్మతం తెలుపుతూ మీరిచ్చిన గడువులోగా దుకాణాలు వేరే ప్రాంతంకి తరలిస్తామని వారు ఎస్సైకు తెలిపారు.

## రైతుల భూ సమస్యలకే రెవెన్యూ సదస్సులు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అధికారులు.

రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించిందని కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో తహసీల్దార్ నాగరాజు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతులు తమ భూముల సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు సమర్పించాలని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకం కొరకు 05, జాయింట్ పట్టాదారులను సబ్-డివిజన్ కొరకు 04, రాస్తా కొరకు 01, హద్దులు చూపించుటకు 01 మొత్తం 11 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కంట కనీరు పెట్టిస్తున్న దుండగులు

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త



ట్రాన్స్ ఫార్మర్ పగల కొట్టి కాపర్ వైరు ఎత్తుకెళ్లిన దృశ్యం

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామం లో ఎర్రిస్వామి వ్యవసాయం తోటలో మంగళవారం రాత్రి దుండగులు ట్రాన్సఫర్మర్ పగలకొట్టి కాఫర్ వైరు ఎత్తుకెళ్లారు రైతు ఎర్రి స్వామి ఉదయాన్నే వ్యవసాయ పొలం లోకి వెళ్లి మోటార్ ఆన్ చేయగా మోటార్ కి కరెంట్ సప్లై లేకపోవడంతో రైతు ట్రాన్స పర్మర్ దగ్గరికి వెళ్లి చూడటంతో ట్రాన్స పర్మర్ కింద పడి ఉండటంతో రైతుఎర్రి స్వామి కింద పడి ఉన్న ట్రాన్స పార్మర్ చూసి గుండెలను బాధకున్నాడు రైతు పొలంలో అరటి మొక్కజొన్న సాగు చేస్తున్నాడు ఒక్కసారిగా ఇలా జరగడంతో రైతు కన్నీటి చుక్క ఆగలేక పోయింది రైతు ఎర్రి స్వామి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు .సోమవారం రోజున అదే గ్రామంలో పాల్ టెక్నికల్ కళాశాలలో కూడా ఇలానే జరిగింది. రెండు రోజుల క్రితం ముదిగల్లు లో ఇదే విధంగా రైతు పొలాల్లో ట్రాన్స ఫర్మర్ పగల కొట్టి కాపర్ వైరు ఎత్తుకెళ్లారు. నియోజకవర్గం లో రైతన్నలకు రాత్రి పూట కంటికి నిద్ర లేకుండా చేస్తున్న దుండగులు ఈ సమస్య కు పరిష్కార ఏం చేయాలో తెలియని పరిస్థితి రైతన్నలు రైతన్నలకి ఉంది. పోలీసులు స్పందించి దుండగులను పట్టుకుని రైతులకు మేలు చేయాలనీ కోరుతున్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

ఈ నెల 21వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డా.ఎం.శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీలు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీ వారు ఇక్కడికి వస్తున్నారని, జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. టెన్త్‌క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ ఏబ్రాంచ్ లోనైనా పూర్తి చేసిన వారు సర్టిఫికెట్స్‌తో ఈ నెల 21వ తేదీన(శనివారం) ఉదయం 9గంటలకు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణకు హాజరు కావాలని కోరారు. ప్రతిఒక్కరూ రిజుమ్, సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో రావాలని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు 9182920381నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## కాలువపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు

బెలుగుప్ప, డిసెంబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తహశీల్దారు షర్మిల

బెలుగుప్ప మండల పరిధిలో కాలవ పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తహశీల్దారు షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈసదస్సులను నిర్వహిస్తున్నామని తెలుపుతూ వచ్చిన గ్రామ రైతులు, ప్రజలతో భూమికి సంబంధించిన అభ్యంతరాలు లాంటివి సమస్యలు ఉంటే అర్జీలు ఇస్తే 45 రోజుల్లో పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. అందులో భాగంగా భూమికి సంబంధించిన వారసత్వ పేర్లు, మార్పులు, చేర్పులు, రీ సర్వే భూములు, భూ విస్తరణలో, చుక్కల భూములు లాంటి సమస్యలను సైతం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, విఆర్ఓ మధుసూధన్, గ్రామ రెవెన్యూ సర్వేయర్ విమల, పంచాయితీ కార్యదర్శి గోపాల్, గ్రామ సర్పంచు పెద్దన్న, పురుషోత్తమ రెడ్డి, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు 45 రోజుల్లో పరిష్కారం చేస్తాం

కుందుర్పి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులు

మండల పరిధిలో కరిగానపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కుందుర్పి మండల తహశీల్దార్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి సమస్యలు పరిష్కారానికి ఈ సదస్సు నిర్వహించామని అర్జీలకు 45 రోజుల్లో పరిష్కారం చూపుతామని అన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామ సర్పంచ్ నాగేంద్ర, మాజీ సర్పంచు చిత్రలింగ బెస్తరపల్లి రాఘవేంద్ర జడ్పిటిసి రాధాస్వామి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. కుందుర్పి తహశీల్దారులు 16 అర్జీలు వచ్చాయని భూములు సమస్యలపై వచ్చాయని తెలిపారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతున్న చర్స్

కంబదూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త



చర్చిలో ముస్తాబు చేస్తున్న దృశ్యం

ఈ నెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలకు కంబదూరులోని సి అండ్ ఐ చర్చ్ ముస్తాబవుతున్నట్లు చర్చి పెద్దలు బుధవారం మీడియాకు తెలిపారు. ఇప్పటికే చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోవు క్రిస్మస్ పండుగలో భాగంగా యువకులు చర్చ్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నట్లు తెలియజేశారు.

## హక్కుల పరిరక్షణ సంస్థ రాయలసీమ జోనల్ కార్యదర్శిగా కె.ఈశ్వరప్ప

రాయదుర్గం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



కె. ఈశ్వరప్ప ఫైల్‌ఫోటో

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాయలసీమ జోనల్ కార్యదర్శిగా కె. ఈశ్వరప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బుధవారం కె.ఈశ్వరప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నాకు మరింత బాధ్యతయుతమైన పదవి ఇచ్చినందుకు కృతజ్ఞుడుగా ఉంటానని తెలిపారు. బాధ్యత యుతంగా నడుచుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నన్ను రాయలసీమ జోనల్ కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర సీఈఓ రామచంద్రరాయుడు, రాష్ట్ర అధ్యక్షులు బిఎస్ కృష్ణారెడ్డి, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## సాగు చేస్తున్న పంటలను పరిశీలించి హార్టికల్చర్ అధికారి

శెట్టూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త



సాగు చేస్తున్న పంటలను పిశీలిస్తున్న హార్టికల్చర్ అధికారి

మండలంలో పలు గ్రామాల్లో సాగు చేస్తున్న పంటలను నేడు బుధవారం హార్టికల్చర్ అధికారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మామిడి చీని టమోటా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం జరిగింది. ప్రస్తుతం మామిడిలో తెగులు ఆశించను చీనీలో పల్లాకు తెగులు, రసం పీల్చే పురుగులు ఆశించకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. తేనె మంచు పురుగుకి ఈమీడ కాఫిడ్ 0.5 మాల్ లేదా క్లోరిఫైరీ 2.5 చన చొప్పున లేదా తయోపాతాక్షం 0.3 గ్రామ్స్‌నీటితో కలిపి పిచికారి చేస్తే తేనే మంచు పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు. రసంపీల్చే పురుగులను బూడిద తెగులు నివారణ మైక్రో బ య్యటానిక్ 1గ్రాం నీటిలో కరిగే గంధకం, చీనిలో పలుకు తెగులకు నివారణకు జింక్ సల్ఫేట్ 5.5 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రాముల మాంగనీస్ సల్ఫేటర్ 2 గ్రాముల బరాక్స్ 1 గ్రాం సున్నం 6 గ్రామ యూరియా 10 గ్రాం కలిపిన మిశ్రమాన్ని సంవత్సరానికి నాలుగు సార్లు పిచికారి చేయడం వలన ఈ తెగులును నివారించ వచ్చు. టమోటాలో బూడిద తెగులు నివారణకు ఎక్సాకోనజోల్ 1 ఎంఎల్ పిచికారి ఆకు తొలిచుపురుగు నివారణకు ప్రొఫెనోఫజ్ 2 ఎంఎల్ లేదా లీటర్స్ పిచికారి చేయాలి కాయ తొలిచే పురుగు నివారణకు బ్లూ బెడ్ అమాయిడ్ 0.3 ఎంఎల్ లేదా లీటర్స్ కలిపి పిచికారి చేసుకోవాల్సినదిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి ఎన్ఆర్ఐ కేశవమూర్తి విరాళం

లేపాక్షి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని చోళసముద్రం గ్రామానికి చెందిన కేశవమూర్తి అమెరికాలో స్థిరపడ్డారు. అతను బుధవారం ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి 11 వేల రూపాయలను అందచేశారు. అవసరమైతే మరికొంత నిధులను కూడా సమకూరుస్తానని కేశవమూర్తి విలేకరులకు తెలిపారు. అదేవిధంగా చోళసముద్రం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి వెంకటేశులు 5 వేల రూపాయలు, గలిబిపల్లికి చెందిన ప్రసాద్ 5 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు.

## జాతీయ రహదారి పనులపై అధికారులతో సమావేశం-ఆర్డీఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు

డి.హీరేహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

సమస్యస్యాత్మకంగా మారిన జాతీయ రహదారి అండర్ పాస్ రహదారి విషయమై కళ్యాణదుర్గం డివిజనల్ అధికారి వసంతబాబు ఎన్‌హెచ్‌ఏ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, భూ యజమానులతో కలిసి సమావేశం



జాతీయ రహదారిపై అండర్ పాస్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

నిర్వహించారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్, సర్వేయర్ రవితేజలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఎన్‌హెచ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, భూ యజమానుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆర్డీఓ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణం పనులు సాగుతున్న ఎన్‌హెచ్‌ఏ 150ఏ అండర్ పాస్‌కు ఎన్‌హెచ్‌ఏ అధికారులు 4.5మీటర్లతో నివేదిక తయారు చేశారని, ఎంత మేర పెంచితే వాహనాలు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని ఆర్డీఓ విచారించారు. అందుకు స్పందించిన ప్రజా ప్రతినిధులు, భూ యజమానులు 5.5మీటర్ల మీద పెంచాల్సిన అవసరం ఉందని ఆర్డీఓకు తెలిపారు. సమావేశమనంతరం ఆర్డీఓ అధికారులు, నాయకులు, భూ యజమానులు, ప్రజలతో కలిసి అండర్‌పాస్ ప్రాంతాన్ని పరిశీలించి ఎన్‌హెచ్‌ఏ అధికారులతో చర్చించి తగిన న్యాయం చేకూర్చేలా చర్యలు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ ఫ్లైఓవర్‌ను పిల్లర్లతో నిర్మించాలని అప్పుడే కర్ణాటక, ఆంధ్ర ప్రాంతంలోని ఆయా గ్రామాల ప్రజలకు అనువుగా ఉంటుందని అండర్ పాస్ ప్రాంతానికి చేరుకున్న గ్రామ ప్రజలు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. వాహనాల అండర్ పాస్ విషయమై మొదటి నుండి ముందుండి ఆయా గ్రామాల ప్రజలకు అండగా నిలిచి పోరాడుతున్న తెదేపా రాష్ట్ర ఆర్యవైశ్య అసోసియేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా నాయకులు బీరగొండ తిప్పేస్వామి, ఫోటో శ్రీనివాసులు, నీలప్ప, సూరి, కనిగిరి వన్నూరుస్వామి తదితరులు ఉన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

డి.హీరేహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



కర్ణాటక మద్యం సీజ్ చేసిన ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బంది

అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ గ్రామ శివారులో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్లి డి.హీరేహాళ్ గ్రామానికి చెందిన ముద్దాయి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయి వద్ద నుండి 48కర్ణాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## బెంగుళూరుకు తరలిన శ్రీఅన్నమ్మదేవి

లేపాక్షి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని చోళసముద్రం గ్రామానికి బెంగుళూరు నుండి వచ్చిన శ్రీఅన్నమ్మదేవి నాలుగురోజుల పాటు గ్రామంలో విశేషపూజలు అందుకుంది. నాల్గవ రోజు బుధవారం అన్నమ్మదేవికి రామానందన్ దంపతులు సాంప్రదాయ రీతిలో ఒడిబియ్యం పెట్టి బెంగుళూరుకు తరలించారు. ఈ సందర్భంగా ఉదయం చౌడేశ్వరిదేవి, అన్నమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వందలాది మంది ముత్తైదువులు పాల్గొన్నారు. ముత్తైదువుల సమక్షంలో వీరభద్రాలయం కమిటీ చైర్మన్ కరణం రామానందన్ దంపతులు అన్నమ్మదేవికి ఒడిబియ్యం నింపారు.

## పాడి ఆవుపై చిరుత దాడి

చిలమత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఆదేపల్లి గ్రామ సమీపంలో మేత మేస్తున్న పాడి ఆవుపై బుధవారం చిరుతపులి దాడి చేసింది. బాధిత రైతు ఆదినారాయణప్ప తెలిపిన వివరాల మేరకు ఆవు గడ్డి మేస్తున్న సమయంలో చిరుతపులి దాడి చేసిందని ఆవు బిగ్గరగా అరవగా అక్కడికి వెళ్లి చూడగా చిరుత దాడి చేస్తుండగా గట్టిగా కేకలు వేయడంతో చిరుత కనుమ ఎర్రకొండ అటవీప్రాంతంలోకి వెళ్లిపోయినట్లు ఆయన తెలిపారు. కనుమ అటవీ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. ఐదేళ్ల క్రితం సంజీవరాయునిపల్లి సమీపంలో చిరుత మృతదేహం లభించగా ఇన్నేళ్ల తరువాత మళ్లీ చిరుత సంచారం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. వీరాపురం, దేమకేతేపల్లి, టేకులోడు, చిలమత్తూరు పంచాయతీల్లో ఎర్రకొండ అటవీ ప్రాంతం విస్తరించి వుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు చిరుతను బంధించి దట్టమైన అటవీ ప్రాంతంలో వదలాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలల అభివృద్ధి కోసం కిషోర వికాసం శిక్షణా కార్యక్రమం

విడపనకల్లు, డిసెంబర్ 18 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కిషోర వికాసం మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ గ్రామాల్లో విద్యను మానివేసిన ఆడపిల్లల జీవితాల్లో మార్పు తీసుకవస్తుందన్నారు. బాల్య వివాహాల నివారణ, బాల కార్మికుల తొలగింపు, పిల్లల నైపుణ్యాభివృద్ధి చేయడం లక్ష్యంగా గ్రామ రీసోర్స్ గ్రూప్‌లు పనిచేయాలని సూచించారు. సిడిపిఒ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత అనంతపురం జిల్లా కోసం మనమంతా కృషి చేయాలని బాల్య వివాహాలు నివారించేందుకు గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డాక్టర్ రాజేంద్ర బాలల ఆరోగ్యంపై శిక్షణ ఇచ్చి పరిశుభ్రత, అనీమియా సమస్యలను వివరించారు. హావలిగి ప్రధానోపాధ్యాయులు ఫోక్సో చట్టం, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి భాస్కర్‌బాబు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న నేరాలు అరికట్టడానికి అవగాహన అవసరమని, బాల్య వివాహాలపై దుష్పరిణామాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, అంగన్‌వాడి వర్కర్లు, సూపర్‌వైజర్లు సమయానుకూలంగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమరాణి, విజయకుమారి, హసీనా, సిహెచ్‌ఆర్ ప్రమీలదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

## - అంబేద్కర్ నగర్ అయ్యప్పస్వామి భక్తమండలి ఆధ్వర్యంలో పడిపూజ - పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, కాలనీవాసులు - అయ్యప్పస్వామికి ప్రత్యేకంగా హారతి ఇచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి




అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యాలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో 21వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో జరిగిన అయ్య ప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అయ్యప్పస్వామి భక్తి మండలి ఆహ్వానం మేరకు ఆయన ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో మాలదా రులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా అయ్యప్ప మాలదారులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వయంగా హారతి ఇచ్చారు. మాలదారులకు ఆయన స్వయంగా అన్నప్రసాదం అందజేశారు. ఇంత పెద దెత్తున పూజా కార్యక్రమం నిర్వహజంచిన భక్త మండలి బృందాన్ని ఎమ్మెల్యే అభినం దించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మినరసింహా, ఆర్టిసి మాజీ గౌరవాధ్యక్షులు రమేష్, భక్త మండలి సభ్యులు ప్రదీప్, సురేష్, శేఖర్, టిడిపి నాయకులు చెరుకు తోట పవన్‌కు మార్, రుషి, నాగరాజు, బికెఎస్. నాగరా జు, ఆంజినే యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు




ఐక్య క్రిస్మస్ వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త బ్యూరో

స్థానిక అంబేద్కర్ భవనము లో బుధవారం రాత్రి ఐక్య క్రిస్మస్ వేడుకల చైర్మన్ వరప్రసాద్ రెడ్డి అధ్యక్షతన, పట్టణంలోని పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, క్రైస్తవులందరూ పాల్గొని ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మొదటగా రెవ. మోజస్ అనిల్ కుమార్, ప్రార్థన నిర్వహించి, అనంతరం కోయర్ వారిచే మధురమైన క్రిస్మస్ పాటలు పాడుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రిస్మస్ వేడుకలకు అంతర్జాతీయ ప్రసంగీకు లు రేవ. గాడ్లి హాజరై , యేసుక్రీస్తు సమస్త మానవాళి కోసం మానవరూ పిగా ఈ లోకంలో జన్మించిన విధానాన్ని, సమస్త మానవాళిని రక్షించడాని కి తన ప్రాణాన్నే బలిగా అర్పించిన విధానాన్ని తెలిపారు. క్రైస్తవ్యం మతం కాదని మానవుల పాపముల నుండి విమోచనకు క్రైస్తవ్యం ఒక మార్గమని వివరించారు. మాజీ మేయర్ మదమంచి స్వరూప పాల్గొని పట్టణంలోని క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవ. మోజస్ అనిల్ కుమార్ ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం అతిథులు అందరూ క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు చివరిలో కొవ్వొత్తుల వెలిగించి క్రిస్మస్ క్యారల్స్ పాడారు. ఈ కార్యక్రమంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు కన్వీనర్, ఏఐ సిసి రాష్ట్ర కార్యదర్శి కాంతి జాన్ వెస్లీ, ఏఐసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరా రి విక్టర్ డేనియల్, జిల్లా అధ్యక్షుడు విల్సన్, ఐ సి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రావు, క్రైస్తవ కమ్యూనిటీ లీడర్ విజయ, పట్టణంలోని పాస్టర్లు ,క్రైస్తవ నాయకులు, క్రైస్తవులు అందరూ పాల్గొని ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా మైనార్టీ హక్కుల దినోత్సవం




మాట్లాడుతున్న జడ్జి శివ ప్రసాద్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మైనార్టీ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, సీనియర్ అడ్వకేట్ ఇటికె నల్లప్ప, వివిధ ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు, పలువురు ముస్లిం మత ప్రభుత్వ ఖాళీలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సామాజిక క ఆర్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి జడ్జి శివ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని అధృకరణ (ఆర్టికల్స్) 25, 26, 29, 30లపై అవగాహన పెంచుకోవాలన్నా రు. ముఖ్యంగా రాజ్యాంగం ప్రసాదించినటువంటి నాటి హక్కులపై, రాజ్యాంగ చట్టాలపై మైనార్టీ సమాజం అవగాహన పెంచుకోవాలని సూచించారు. మైనార్టీ హక్కులకు భంగం కలిగితే చట్ట పరంగా, ఏ విధంగా రక్షణ పొందాలన్న అంశాలను వివరించారు. ఇందులో భాగంగా మైనార్టీ హక్కుల రక్షణకు సంబంధించి వివిధ తీర్పులను ఉదాహరణంగా తెలి పారు. అనంతరం ఆర్టికల్ 25, 26లో ఉన్న మైనార్టీ హక్కుల రక్షణ గురించి విషయాలను పేర్కొన్నారు. ఆర్టికల్ 29లో మతపరమైన విశ్వాసాలు పాటించడంలో ఇతర మతాల విశ్వాసాలకు భంగం వాటిల్ల కుం డా ప్రవర్తించాలని ఉందన్నారు. ఆర్టికల్ 30లో కూడా మైనార్టీ విద్యా సంస్థలు ఆయా యాజమాన్యాల వ్యవహార విధి విధానాల గురించి వివరించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ అల్ప సంఖ్యాకుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని, ఆర్టికల్ 28, 29, 30 రాజ్యాంగంలో ఉన్న హక్కులు, విధులు ముఖ్యంగా ఆర్టికల్ 30లో ని విద్యా హక్కు గురించి క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా పలువరు మైనార్టీ, క్రిస్టియన్ ప్రజానీకం వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తొలిసారి జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని మైనార్టీ సంఘాల ప్రతినిధులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో ఖాళీగా ఉన్న, ఉ న్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు గత నెల నిర్వహించడం జరిగింది. శారద నగర పాలక ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు పాఠశాల సహాయకులు, శ్రీదేవి, పొట్టి శ్రీరాములు నగర పాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా, రాజేంద్ర నగర పాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, నిన్న ఉత్తర్వులు పొంది, ఆయా పాఠశాలల్లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా, ఏపిటిఎఫ్ 1938నగర శాఖ వారిని మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్, అశోక్ నాయక్, నగర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణనాయక్, హుస్సేన్ ఖాన్, సభ్యులు హెచ్ రామరాజులు, గాంగేనాయక్, ఆదినారాయణ, రవీంద్ర విజయ్‌భాస్కర్‌రెడ్డి, జయరాం నాయక్, నాగేంద్ర, బాలాజీ నాయక్, సంపత్, తిరుపాల్‌నాయక్, రామకృష్ణ, మొదలైన వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జె.సి చొరవతో చుక్కలూరులో సిసి రోడ్ల నిర్మాణం



సిసి రోడ్డు వేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలో ఎట్టకేలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చొరవతో సిసి రోడ్ల నిర్మాణం గ్రామ ఇన్‌చార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన 30 లక్షల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్నో ఏళ్ల ఎదురు చూసి నిరాశతో వున్న ప్రజల కళ్లల్లో నేడు ఆనందం కలుగుతోందంటే ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రిమున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి చొరవ అని ఆయన తెలియచేశారు.

# హోరాహోరీగా అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీ



క్రికెట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌కె యూనివర్సిటీ అంతర్ కళాశాల హోరాహోరీగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆర్డిటి మైదానంలో నిర్వహించడం జరిగింది. అందులో వివిధ కళాశాల క్రీడా జట్లు పాల్గొన్నాయి. మొదటి ఎస్‌విడిసి, ఎస్ఎస్‌జిఎస్ మధ్య జరిగిన పోరులో ఎస్‌విడిసి 195/6(20ఓవర్స్), ఎస్ఎస్‌జిఎస్ 178/10, లోహిత్ 84 పరుగులు, షామిత్ 102 పరుగులు, ప్రదీప్‌రెడ్డి 3 వికెట్స్ ఎస్‌విడిసి డిగ్రీ కళాశాల 17 పరుగులతో గెలుపొందింది.

రెండవ మ్యాచ్‌లో శ్రీ వివేకానంద 108/5, జిడిసి తాడిపత్రి 107/5 మధ్య జరిగిన పోరులో శ్రీ వివేకానంద 5 వికెట్స్ తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్‌లో ఎస్ఎస్‌బిఎన్ 195/9, శ్రీ వాని డిగ్రీ కాలేజీ 168/8, అర్జున్ టెండుల్కర్ 45 పరుగులు, పృథ్వి 74 పరుగులు, జయకృష్ణ 5 వికెట్స, మధ్య జరిగిన పోరులో ఎస్ఎస్‌బిఎన్ 2 వికెట్స్ తేడాతో గెలుపొందింది. నాల్గవ మ్యాచ్ బ్లూ మూన్ డిసి కదిరి 146/5 (16ఓవర్స్), జిడిసి ఎటిపి 145/9(20 ఓవర్స్) మధ్య జరిగిన పోరులో బ్లూ మూన్ డిసి కదిరి 4 వికెట్స్ తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో డా.ఇ.రమేష్ బాబు రి జిస్ట్రార్, ఎస్.కె.విశ్వవి ద్యాల యం అనంతపురం, క న్వీనర్ డా.బి.జెస్సీ సెక్రెటరీ స్పోర్ట్స్ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధ ర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ డా.ఎన్‌వి.ప్రసాద్, సెక్రెటరీ ఎం.శ్రీనివాసులు, నాయక్, వివిధ డిగ్రీ క ళాశాల ఫిజికల్ డైరెక్టర్లు శ్రీరామ్, ప్రసాద్ క్రికెట్ క్రీడాకారులు, వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన కటిక జయరాం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై హోం మంత్రి అమిత్‌షా చేసిన అవహేళనను ఆంధ్రప్రదేశ్‌షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్స్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషి యేషన్ అధ్యక్షులు కటిక జయరాం,ప్రధాన కార్యదర్శి రాజారమేష్, ప్రకాష్ బాబు, లక్ష్మినారాయణ, సునీల్‌కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ పేరంటే మీకు నచ్చకపోవచ్చు ప్రస్తుతం అనేక మంది గుండెల్లో ఆరాధ్యదైవంగా అంబేద్కర్ ఉన్నారని మరచిపోకూడదన్నారు. దేశంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి భారతీయుడు ఆరాధించే దైవం అంబేద్కర్ అంతేకాదు ప్రపంచం అంతా ఆయనను కీర్తిస్తోందని తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్‌ని అవమానిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజినేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



డిప్యూటీ తహశీల్దారుకి వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని కలగళ్ల గ్రామంలో బుధవారం రోజున స్థానిక పంచాయితీ కార్యాలయం దగ్గర డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ ఆధ్వర్యం లో రెవెన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ సమస్య లను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం చేపట్టిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు. అనంతరం భూములకు సంబంధించిన సమస్యలపై గ్రామ రైతుల నుంచి వచ్చిన 99 అర్జీలన్నింటిని పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఆయేషా, వీఆర్‌ఓలు శంకరనారాయణ, లక్ష్మణ్, లింగారెడ్డి, సచివాలయ సిబ్బంది అర్జీదారులు పాల్గొన్నారు.

# బాలాజీ కాలేజీ ఆఫ్ పార్మసీ హెటిరో ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం



బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ హెటిరో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని బాలాజీ కాలేజీ ఆఫ్ పార్మసీలో డిసెంబర్ 18, 2024న హెటిరో ఫార్మస్యూటికల్స్ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 16 మంది విద్యార్థులు హెటిరో సంస్థలో ఉద్యోగ అవకాశాలను సంపాదించారు. హెటిరో ఫార్మా స్యూటికల్స్, ఫార్మసీ రంగంలో విశ్వసనీయ సంస్థగా, గ్లోబల్ మార్కెట్‌లో తన సత్తాను చాటుతున్న సంస్థ, ఈ సంస్థ నాణ్యతా ప్రమాణాలు, పరిశోధన, అభివృద్ధి పరంగా ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందింది. ఈ కార్యక్ర మంలో శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.పల్లె వెంకట్ కృష్ణ కిషోర్, ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ విష యాలు మా కాలేజ్ విద్యార్థుల ప్రతిభను, నిబద్ధతను చాటుతున్నా యని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ మేనేజ్‌మె ంట్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్మెంట్ ఇన్‌చార్జ్ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు. వారు విద్యార్థుల కష్టాన్ని, విజయాన్ని ప్రశంసిస్తూ, వారందరికీ మరింత ప్రగతికి ప్రోత్సా హం అందజేశారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా పూర్తి చేయ డానికి సకల సదుపా యాలు కల్పించిన బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మేనేజ్‌మె ంట్‌ను విద్యార్థులు, తల్లిదం డ్రులు అభినందించారు. హెటి రో సంస్థతో కలిసికట్టుగా మరి న్ని అవకాశాలు కల్పించడానికి కాలేజ్ కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు.

# అనంతపురంలో కూచ్ బెహర్ అండర్-19 మ్యాచ్



కూచ్ బెహర్ ట్రోఫీకి సిద్ధమైన గ్రౌండ

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్18,ప్రభాతవార్త:

అనంతనపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ బిసిసిఐ కూచ్ బెహర్ అండర్-19 ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ డిసెంబర్ 22 నుండి 25 వరకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో ఆంధ్ర వర్సెస్ మహారాష్ట్ర మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు సబ్ కమిటీలను ఏర్పాటు చేసెందుకు ఏడీసీఏ సమావేశం నిర్వహించింది.జట్టు మరియు మ్యాచ్ అధికారులు డిసెంబర్ 20న అనం తపురంకు చేరుకుంటారు.ఆంధ్ర జట్టులో ఇద్దరు అనంతపురం ప్లేయర్లు కె.హెచ్.వీరారెడ్డి,ఎ.జయంత్ కృష్ణ ఉన్నారు.అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో మొదటి నాకౌట్ గేమ్‌ను నిర్వహించడానికి గ్రౌండ్ మరియు పిచ్ సిద్ధమవుతోంది.

# భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి.

పామిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

భూముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీధర మూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని గజరాం పల్లి, నీలూరు గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కరించటమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఎంపిడిఓ తేజోష్ణ మాట్లా డు తూ నిభందనలను అనుసరించి ప్రతి లబ్దిదారునికి లబ్ది చేకూర్చే ందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంది ంచిన అన్ని సమస్యలతో పాటు అభివృద్ధి ప్రజాసమస్యకు పరిష్కరి స్తూనే అభివృ ద్ధికి పాటుపడుతామని తెలి యజేశారు. నీలూరు గ్రామానికి చెందిన ఎస్సీలు తాము సాగు చేసుకుంటున్న భూములను ఇతర గ్రామానికి చెందదిన వారికి ఇచ్చారని వెంటనే వాటిని రద్దు పరిచి సాగు అనుభవం కింద మాకం దరికీ డీ పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్ శ్రీధరమూర్తి దృష్టికి తీసుకురాగా స్పందిం చిన ఆయన సదరు భూ ములను ప్రత్యక్షంగా పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చా రు. ఆయాగ్రామాల్లో 37 అర్జీలు వచ్చాయని వాటిని పరిశీ లిం చి పరిష్కారానికి చర్యలు తీసు కుం టామని వెల్లడించారు. మండల సర్వేయర్, విఆర్‌ఓలు, ఆయాసచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంటలకు ప్రీమియం చెల్లించాలి

## కక్కలపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ శశికళ



కక్కలపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్,డిసెంబర్18ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో పంటలు వేసిన ప్రతి రైతు పంటలను నమోదు చేసుకుని రబీ క్రాప్ కోసం ఈ నెల 30 వ తేదిలోపు వారు వేసిన పంటలకు ప్రీమియం చేల్లించాలని అధికారులు రైతులకు తెలియజేశారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి,కాటిగానికాల్వ పంచాయితీలోని రైతు సేవా కేంద్రాల సమీపంలోని రైతుల పొలాల్లో ఏఓ శశికళ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులు వేచిన కంది పంటలను పరిశీలించి రైతులకు కంది పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహాలు,సూచనలు చేసి రైతల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వేసిన పంటలకు సంబంధించి వరికి రూ.630,టమోటాకు రూ.1600, మామిడికి రూ. 1650 ఎకరాకు ప్రీమియం బ్యాంక్‌లో చెల్లించాలన్నారు. రైతులు ట్రాక్టర్ పనిముట్లు కావాలని అధికారులను కోరగా తప్పకుండా ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే ట్రాక్టర్ పనిముట్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కక్కలపల్లి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ట య్య, ఏఈఓ మురళికృష్ణ, రైతు సేవా సిబ్బంది కిషోర్ కుమార్, దేవేంద్ర, ఇతర శాఖ సిబ్బంది టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 1 నుంచి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో 1 జనవరి 2025వ తేది ఆదివారం అనంతపురం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో 30 సంవత్సరాలు పైబడి 100 సంవత్సరాలు వయస్సు గల వారికి స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.సుధాకర్, సెక్రెటరీ యస్.సికిందర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ..ప్రతి 5 సంవత్సరాలకు ఒకగ్రూప్ అనగా 30+35+40+ 45+ 50+55+60+65+70+75+80+85+90+95+100 ఇలా ఐదు సంవత్సరాలకు ఒక వయస్సు గ్రూపు కలవారు పురుషులు, స్త్రీలకు జనవరి 5 ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ ఈవెంట్స్ జరుగును. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 100 మీటర్స్, 800 మీ.రన్, షాట్‌పుట్, జావలిన్‌త్రో, డిస్క్‌త్రో, 5 కిలోమీటర్స్ వాకింగ్ కలవు. పాల్గొనదలచిన క్రీడాకారులు, క్రీడామనులు, మీ యొక్క వయస్సు దృవీకరణ పత్రము కల ఏదేని ఒక కార్డు చూపించిజిల్లా, రాష్ట్ర మీట్‌లలోపాల్గొనుటకు తగు ఎంట్రీఫీజు చెల్లించి మీ పేర్లను నమోదు చేసుకోవలెను. జిల్లా మీట్‌లో సెలక్షన్‌లో పాల్గొని గెలుపొందిన వారు కాకినాడలో 1 ఫిబ్రవరి 2025 నుంచి 3 ఫిబ్రవరి 2025 వరకు జరుగు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనుటకు అవకాశం ఉంటుంది. కావున అనంతపురం జిల్లాలో గల స్త్రీ, పురుష క్రీడాకారులు విరివిగా పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయగలరని జిల్లా మాస్టర్స్ ప్రెసిడెంట్ కె.సుధాకర్, సెక్రెటరీ యస్.సికిందర్ కోరారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం - తహశీల్దారు బ్రహ్మయ్య




సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య



ఎస్‌సి కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న తహశీల్దారు

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

.రెవెన్యూ సదస్సులతో మండల వ్యాప్తంగా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తరిమెల గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న భూ సమస్యలను పరిష్కరిం చడానికి ఇదొక చక్కటి వేదిక అని ఆయన తెలిపారు.

అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలా కుమారి, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకు మార్, విఆర్‌ఓ నవీన్ కుమార్, గ్రామ సర్వేయర్ బ్రహ్మయ్య, పంచాయితీ కార్యదర్శి చంద్రమౌళి, సర్పంచు ఓబులేసు, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, విజయ్‌కుమార్, సంజీవ రాయుడు, దాసరి రామాంజినే యులు, సిపిఐ నాయ కులు చికెన్ బాషా, ఖాదర్‌వలి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్‌చాలీసా పారాయణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నగరంలో లలిత కళా పరిషత్‌లో హనుమాన్ చాలీసా ప్రచార సమితి, శ్రీపవన యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా వ్యక్తిగత, గ్రూపు విభాగంలో నిర్వహించిన పోటీలకు నగరంలో వివిధ పాఠశాల నుంచి దాదాపు 56 పాఠశాల నుంచి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. హనుమాన్ చాలీసా పోటీలు నిర్వహించడం సమాజంలో మంచి జరగడానికి ఇలాంటి కార్యక్రమాలుచాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మజ, ఆకుల రాఘవేంద్ర, ఎస్కే యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రర్ సుధాకర్‌బాబు, సంధ్యామూర్తి, ప్రైవేట్ స్కూల్ అసోషియేషన్ అపుస్మ నాయకులు పుల్లారెడ్డి, రవికుమార్, శ్రీనాథ్, నాగరాజు,ప్రైవేట్ స్కూల్ అసోషియేషన్ ఎడిపిఎస్ఎ రవి చంద్రారెడ్డి, రమణారెడ్డి, రాఘవేంద్ర, మహేంద్రుడు, హనుమాన్ చాలీసా ప్రచార సమితి సభ్యులు వకీల్ మురళీ, సత్యనారాయణ, ప్రసాద్, శ్రీధర్, మల్లికార్జున, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కూడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలకు నేడు గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విలేకరుల సమావేశంలో ఏఈ గౌస్ మహ్మద్ బాషా తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులు, ప్రజలు, షాపు యజమానులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఆవుదూడకు శస్త్ర చికిత్స

## - పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం



ఆవుకు శస్త్ర చికిత్స చేస్తున్న పశు వైద్యాధికారి డాక్టర్ పద్మనాభం

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బండ్లపల్లి, పప్పూరు గ్రామానికి చెందిన జనార్ధన్‌రెడ్డికి చెందిన పాడి రైతు ఆవు మూడు రోజుల క్రితం ఈనింది. కోడెదూడ పుట్టడంతో రైతు ఎంతోసంతోషించారు. ఎంతో ఆరోగ్యంగా ఉంటూ పాలు తాగుతూ ఉన్న దూడ మల విసర్జన చేయడానికి ఎ ంతో కష్టపడుతూ ఇబ్బంది పడుతుండటంతో రైతు దూడకు మలద్వారం లేదు, పుట్టుకతోనే ఇలా ఉందని డాక్టర్ పద్మనాభం వద్దకు తీసుకెళ్లారు. వెంటనే డాక్టర్ పరీక్షించి ఆపరేషన్ నిర్వహించారు. కానీ పెద్ద పేగులో భాగవాహిక మలవాహిక రెక్టంశాక్ కనిపించకపోవడంతో మలం బయటికి రాని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో నార్పల డాక్టర్, శింగనమల సహాయ సంచాలకులు డా.పద్మనాభంకు రెఫర్ చేయడంతో వెంటనే ఆయన పరీక్షించి శస్త్రచికిత్స నిర్వహించి కృత్రిమ మలద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. వెంటనే మూడు రోజుల నుంచి పేరుకుపోయిన పేడనంతా దూడ విసర్జించడం జరిగింది. ఒక్కసారిగా స్వాంతన పొంది లేగ దూడ ఎంతో ఉషారుగా తిరుగుతూ కనిపించింది. ఈ శస్త్ర చికిత్స నిర్వహణలో అంబులెన్స్ డాక్టర్ సునీత, శిక్షణ డాక్టర్ స్నేహ, పారావెట్ ప్రసన్న, గీత తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I. VENKATESH THORALLI PRASANNA [OLD NAME] S/O PRASANNA KUMAR THORALLI RAMASWAMY H.NO. 26-4-864/17, BALAJI NAGAR HINDUPUR-515201 SRI SATHYA SAI DISTRICT (A P) CHANGING MY NAME FROM VENKATESH THORALLI PRASANNA [OLD NAME] TO **THORALLI PRASANNA KUMAR VENKATESH** [NEW NAME] HENCE FORTH I AM BEING CALLED AS **THORALLI PRASANNA KUMAR VENKATESH** FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**

I. KUSUMA THORALLI VENKATESH [OLD NAME] W/O THORALLI PRASANNA KUMAR VENKATESH H.NO.26-4-864/17, BALAJI NAGAR HINDUPUR-515201 SRI SATHYA SAI DISTRICT (A P) CHANGING MY NAME FROM KUSUMA THORALLI VENKATESH [OLD NAME] TO **THORALLI VENKATESH RANGALAKSHMI** [NEW NAME] HENCE FORTH I AM BEING CALLED AS **THORALLI VENKATESH RANGALAKSHMI** FOR ALL PURPOSES

**SRI VIJAYANAGAR COLLEGE OF LAW - ANANTAPURAMU**
(Affiliated to S.K.University)
Housing Board Colony, Anantapuramu - 515001, Phone: 08554 - 240024

**L.L.B & L.L.M SPOT & CAT-B ADMISSIONS NOTIFICATION 2024 - 2025**

| S No | Courses | Total Seats (Including EWS) | CAT-A Reported | SPOT Vacncy | CAT-B Vacancy (20%) |
|---|---|---|---|---|---|
| 1 | 3 Year L.L.B. | 330 | 127 | 113 | 60 |
| 2 | 3 Year L.L.B.(Hons) | 198 | 65 | 79 | 36 |
| 3 | 5 Year B.A.,L.L.B. | 132 | 28 | 68 | 24 |
| 4 | 3 Year BBA,L.L.B. | 66 | 10 | 38 | 12 |
| 5 | LLM - Corporate and Security Law | 22 | 12 | 4 | 4 |
| 6 | LLM - Criminal Law | 22 | 14 | 2 | 4 |
| 7 | LLM - Constitutional & Legal Order | 22 | 12 | 4 | 4 |

Applications are available in the college office. Filled in applications with all necessary enclosures should be submitted in the college office on or before 5 P.M. on 21.12.2024. Date of conducting Spot & CAT-B Admissions is on 23.12.2024 from 10 A.M. to 5 P.M. Admissions are purely on merit basis as prescribed by the AP Government, APSCHE & B.C.I.

Sd/- Principal

